# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా నర్కుడ

**111 జీవో ను బేఖాతర్ చేస్తూ చేస్తూ అక్రమ షెడ్లు**

**అక్రమ నిర్మాణాలకు గ్రామపంచాయతీ అధికారులే సహకరిస్తున్నారా...**

**నోటీసులు ఇచ్చిచేతులు దులుపుకుంటున్న గ్రామ పంచాయతీ అధికారులు**

**తక్షణమే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్**




రాజేంద్రనగర్, శంషాబాద్ మార్చి 26, (ప్రజా కలం ప్రత్యేకం)

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం నర్కుడ గ్రామ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న గ్రామపంచాయతీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 307,309 పెద్ద ఎత్తున అక్రమ గోదాములు నిర్మాణాలు జరుగుతున్నాయి ఈ గోదాములకు గ్రామపంచాయతీ నుండి అనుమతులు లేవు. అయినా ఇదేచ్ఛగా ఎకరం నిర్మాణాలు గత సంవత్సరం నుండి నిర్మాణాలు జరుగుతున్నాయని అయినా గ్రామపంచాయతీ అధికారులు అటువైపు కన్ను నెత్తి చూడడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. దాదాపు సంవత్సరం కాలం నుండి నడుస్తున్న ఈ గోదాములు పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.వారికి తెలియాలని చిన్న నిర్మాణం జరిగితేనే నాన్న యాగి ఇంత పెద్ద ఎత్తున అక్రమ గోదాములు నిర్మాణం జరుగుతుంటే



అధికారులు ఏం చేస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ గోదాంల వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఈ గోదాముల వ్యవహారంలో పెద్దల ప్రమేయం ఉన్నందున అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామ పంచాయతీకి ఈ అక్రమ నిర్మాణాల ద్వారా ఒక్క రూపాయి కూడా ఆదాయం లేకపోవడం విడ్డూరం అని అంటున్నారు.

అధికారులపై ఒత్తిడి చేస్తున్న ప్రజాప్రతినిధి

మండల పరిధిలోని నర్కుడ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఈ అక్రమ గోదాములో వ్యవహారంలో ఆ గ్రామానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం అధికారులు పై పూర్తి స్థాయిలో ఒత్తిడి తెచ్చి అటువైపు వెళ్లకుండా అతను అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అందుకే అధికారులు సదరు అక్రమ గోదాములపై చర్యలు తీసుకునేందుకు వెనకాడుతున్నారని సదరు ప్రజాప్రతినిధి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి

మహేశ్వరం, మార్చి 25, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అల్మాస్ గూడా లోని మధురా నగర్, న్యూ మధురా నగర్, రామిడి హిల్స్ కాలనీల లో బీటీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ వాసులకు, వాహనదారులకు ఇబ్బందిగా ఉండడంతో సీఎం రేవంత్ రెడ్డి, మేయర్



చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సహకారంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు సుమారు కోటి పై చిలుకు వ్యయంతో నిర్మాణం జరుగుతుంది అని అన్నారు.ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అల్మాస్ గూడా లోని మధురా నగర్, న్యూ మధురా నగర్, రామిడి హిల్స్ కాలనీల లో బీటీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ వాసులకు, వాహనదారులకు ఇబ్బందిగా ఉండడంతో సీఎం రేవంత్ రెడ్డి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సహకారంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు సుమారు కోటి పై చిలుకు వ్యయంతో నిర్మాణం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి, ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, వినోద్ నాయక్, రాంచందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తీగల కృష్ణారెడ్డికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు

మహేశ్వరం, మార్చి 25, (ప్రజా కలం)

హోలీ పండగ సందర్భంగా మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మీర్పేట్ లోనే క్యాంపు కార్యాలయంలో మహేశ్వరం మాజీ శాసన



సభ్యుడు తీగల కృష్ణారెడ్డి ని కలిసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరిచి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ తీసుకువచ్చేలాగా అందరం కష్టపడి పని చేయాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి

రాజేంద్రనగర్, శంషాబాద్, మార్చి 25, (ప్రజా కలం)

మంగళవారం నాడు నార్సింగ్ లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి కోరారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, చేవెళ్ల టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ హాజరవుతారని చంద్రారెడ్డి తెలిపారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని చంద్రారెడ్డి కోరారు.



## హోలీ వేడుకలలో విషాదం

### చెరువులో దిగిన ఇద్దరు యువకులు మృతి

మహేశ్వరం, మార్చి 25, ప్రజా కలం ప్రతినిధి:

మహేశ్వరం మండల కేంద్రం నందు పల్లి లో సోమవారం జరిగిన హోలీ వేడుకలలో భాగంగా స్నానానికి చెరువులో దిగిన ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం నందిపల్లి గ్రామానికి చెందిన యువకులు జగన్, సురేందర్ మిగతా మిత్రులతో కలిసి హోలీ వేడుకలలో పాల్గొన్నారు. వేడుకల అనంతరం నందు పల్లి పెద్ద చెరువులో ఈతకు వెళ్లారు. మొత్తం 6 మంది యువకులు చెరువులో స్నానానికి వెళ్లారు. నలుగురు యువకులు ఈత రాకపోవడంతో గట్టుమీదనే ఉన్నారు. జగన్, సురేందర్ లకు ఈత రావడంతో చెరువులోకి దిగారు. ఇద్దరిలో జగన్ నీటిలో మునిగి పోతుండడంతో సురేందర్ అతని రక్షించడానికి వెళ్లి ఒకరికొకరు పట్టుకొని చెరువులోకి మునిగి చనిపోయారు. మద్యం సేవించి చెరువులోకి దిగడంతో ఊపిరాడక మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం ఖయం

### అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి

మహేశ్వరం, మార్చి 26, (ప్రజా కలం)

కాంగ్రెస్ పార్టీ ఘన విజయం తథ్యమని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి అన్నారు.ఆదివారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి రంజిత్ రెడ్డి శేర్లింగంపల్లి ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ విచ్చేసినారు. ఈ సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఇప్పటికే ప్రజలు దేశ వ్యాప్తంగా గత పదేళ్లలో బీజేపీ దోపిడీ పాలన తో విసిగి పోయారని, ఆ క్రమంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ని చేవెళ్ల తో పాటు దేశ వ్యాప్తంగా భారీ ఆధిక్యత తో గెలిపించ డానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తప్పుడు వాగ్దానాలతో , ప్రజల ఆస్తులను భారీగా కార్పొరేట్లు కు దోచిపెట్టిన విషయాన్ని ప్రజలు గమనిచారని తెలిపారు.

చేసిన అభివృద్ధిని చెప్పుకోలేని స్థితి లో ఉన్నారు ఇటు రాష్ట్రం లో బి ఆర్ ఎస్, దేశం లో బీజేపీలు ఉన్నాయని తెలిపారు. అదే క్రమం లో గడచిన మూడు నెలల్లో నే కాంగ్రెస్ ఇచ్చిన మహిళల ఉచిత బస్ ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి , రైతు భరోసా,ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, యువ వికాసం, హామీల నేరవెర్పుకు చిత్త శుద్ధితో




కృషి చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తిన్నారని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి గారు అన్నారు. ఇక బిజేపీ విష యానికి వస్తే దేశాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించి చివరికి చేసిన అభివృద్ధి చెప్పుకోలేక మతం పేరుతో ఓట్లు అడుక్కునే నీచ స్థాయికి దిగా జారడం శోచనీయం అన్నారు. కనుక ఈ విషయాలను కార్యకర్తలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి, ప్రతి ఓటును అభివృద్ధి చేసే కాంగ్రెస్ కు చేరేలా కష్టపడి పనిచేయాలని కోరారు.కష్టించి పనిచేసే ప్రతి కార్య కర్త వెనుక తాను అండగా నిలబడతా నని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో పా ల్గొని విజయవంతం చేసినందుకు వారికి పేరు పేరునా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## మాతృదేవోభవ లో ఘనంగా హోలీ సంబరాలు

### ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి

మహేశ్వరం, మార్చి 26, (ప్రజా కలం)

బాలాపూర్ మండలం నాదర్గుల్ లో ఉన్నటువంటి మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలోని 125 మంది మతిస్థిమితం లేని అనాధ, మానసిక వికలాంగులకు మానసిక ఉల్లాసం కోసం ప్రతి సంవత్సరంలాగే ఈ రోజు కూడా





హోలీ సంబరాలు ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి గారు మరియు వారి కుటుంబసభ్యులతో ఎంతో ఘనంగా చేసుకోవడం జరిగింది. మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఉన్నటువంటి 125 మంది అనాధ మానసిక వికలాంగులు ఎంతో ఉత్సాహంగా హోలీ సంబరాల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు రంగులు పూకుసుని, డాన్స్ లు చేస్తూ ఎంతో ఉల్లాసంగా హోలీ చేసుకోవడం జరిగింది.

గిరి గారు పిల్లలు (గట్టు లోహిత, గట్టు అభిరాం) బయట వారి స్నేహితులతో హోలీ ఆడుకునే అవకాశం ఉన్నా కూడా ఆశ్రమంలో ఉన్న అనాధలే వారి స్నేహితులు,బంధుమిత్రులుగా భావించి 125 మంది అనాధలతో ఎంతో ఉల్లాసంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి గారు, వారి కుటుంబ కుటుంబ సభ్యులు మరియు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ నాయక్

మహేశ్వరం, మార్చి 25, (ప్రజా కలం)

యాదాద్రి భువనగిరి సమీపంలో నూతనంగా నిర్మించిన స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి ని జాతీయ బంజారా మిషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ తిరుపతిగా భావించే ప్రజలు ఈ దేవాలయానికి నిత్యం వైల సంఖ్యలో ప్రజలు దర్శనించుకుంటున్నారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ కుటుంబ సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరగాలని భగవంతుని ప్రార్థించారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న చిగురింత నరసింహారెడ్డి

మహేశ్వరం, మార్చి 26, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ మెగా డ్రీమ్ సిటీ లో సయ్యద్ సుఫియా





అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహారెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో, అఫ్జల్ , మహమూద్,బాబా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకలలో పాల్గొన్న తాళ్ళ శ్రీనివాస్ గౌడ్

శంషాబాద్, మార్చి 26, (ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్, చౌదర్ గూడ బి ఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ళ శ్రీనివాస్ గౌడ్ గ్రామస్థులతో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ, రాష్ట్రాల్లో ప్రజలంతా సంబరాల్లో మునిగిపోయారు. ఉదయం నుంచే రంగులు పట్టుకుని ఒకరిపై ఒకరు చల్లుకుంటున్నారు. ప్రధాన నగరాల్లో అయితే... ఓ ప్రాంతంలో అందరూ గ్యాదరై... హోలీ జరుపుకుంటున్నారు.

రంగుల పండుగ హోలీ అంటే అందరికీ ఇష్టమే చిన్న, పెద్దా తేడా లేకుండా అంతా కలిసి రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా హోలీ సంబరాలే కనిపిస్తున్నాయి చిన్నారులు రంగులతో వీధుల్లోకి వచ్చేశారు. స్నేహితులు, బంధువులపై రంగులు చల్లుకుంటూ రాజకీయ నేతలు కూడా తామేమీ తక్కువ కాందంటూ హోలీ సంబరాల్లో పాలుపంచుకుంటున్నారు. రంగుల్లో మునిగి తేలుతున్నారు.



## తుక్కుగూడ మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గా కప్పల రాజు నియామకం

### నియామక పత్రాన్ని అందజేసిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బర్రె రాజ్ కుమార్

మహేశ్వరం, మార్చి 26, (ప్రజా కలం) :

తుక్కుగూడ మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గా కప్పల రాజు నియమించడం జరిగిందని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బర్రె రాజ్ కుమార్ అన్నారు. తుక్కుగూడ మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గా కప్పల రాజు కు నియామక పత్రాన్ని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బర్రె రాజ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు.కప్పల రాజు మాట్లాడుతూ నాకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచన్న గారి లక్ష్మారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు శివగల యాదయ్య, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కందుల సమత, బుసన్న గారి స్వామి, కోట గళ్ళ రాజకుమార్,గొంగరి జానకిరామ్ బోధ పాండు రంగారెడ్డి, శేఖర్ రెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

